# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 2 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్‌లో వస్తున్న

## బెట్టింగ్‌లను నమ్మవద్దు



కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ ఏప్రిల్ 1. దేవునిపల్లి పరిధిలో యువత సోషల్ మీడియాలో అయినా ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ లో వస్తున్న బెట్టింగ్ లను నమ్మవద్దని బెట్టింగులకు పాల్పడి యువత చెడు మార్గాలను ఎంచుకొని జీవితాలు పాడు చేసుకోవద్దని దేవునిపల్లి ఎస్ఐ. రాజు అన్నారు. సోమవారం ఎస్సై మీడియాతో మాట్లాడుతూ బెట్టింగులలో డబ్బులు పోగొట్టుకుని ప్రాణాలు సైతం తీసుకుంటున్నారన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సన్న బియ్యం పథకం

# పేద ప్రజలకు వరం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నిమండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ సన్నబియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారునుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని. ప్రభుత్వం రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా చేసిందన్నారు. మండలంలోని 26 రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని తీసుకువెళ్లాలన్నారు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తారని, సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య ,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ నగేష్,తాండూర్ గ్రామ అధ్యక్షులు ముత్యాల్ల దేవకుమార్,నాయకులు నర్సింహారెడ్డి,సంజీవులు, జీవరత్నం, సంగయ్య,హైమద్,బాబు,మధు సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమంలో

## ఆగ్రో చైర్మన్ కాసుల

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 01.** పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ధర్నాకు మంగళ వారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ఆగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఢిల్లీ తరలి వెళ్లారు.



ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ,

# భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా

..మిగతా 2లో



## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**రామారెడ్డి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మంగళవారం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ చౌక ధరల పంపిణీ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పశుపతి,మార్కెట్ డైరెక్టర్ రావుఫ్ , బట్టు సత్యం మండల యూత్ అధ్యక్షులు గణేష్, రామారెడ్డి కో ఆర్డినేటర్ రవీందర్ గౌడ్ , కిషన్ యాదవ్ మహిళా అధ్యక్షురలు అంజవ్వ, నరేందర్ , లింగం, నామాల రవి,అద్నాన్,తూర్పు రాజు , శ్రీనివాస్ , అంబాయ్ ప్రసాద్ ,మండల సీనియర్ నాయకులు బండి ప్రవీణ్ , నర్సింలు , రమేష్ , హెూలీ మామ , బుచ్చయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### బదిలీపై వెళ్తున్న రేంజల్ ఎస్సైని సన్మానించిన

## నీలా యువకులు

**రెంజల్, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):** రెంజల్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన సాయన్న ఇటీవల బదిలీపై వెళుతున్న సందర్భంగా నీలా యువకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై సాయన్న బదిలీపై ఆదిలాబాద్ కు వెళ్తున్న సందర్భంగా ఆయనను సన్మానించడం జరిగిందన్నారు. ఎస్సైగా విధులు నిర్వహించిన సాయన్న రేంజల్ మండలానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన బదిలీపై వెళ్లడం చాలా బాధాకరం అని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. షేక్ మునీర్, ముజీబ్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**పాల్వంచ ప్రజాజ్యోతి ఏప్రిల్ 1.** మంగళవారం సాయంత్రం అందాజా ఆరు గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు వాడి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు అక్కడికి మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ వెళ్లి రైడ్ చేయగా వాడి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 22,260/- 4 మొబైల్స్, రెండు బైక్స్ సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా పేకాట ఆడితే చట్టరీత్య చర్య తీసుకొనిబడును. అదేవిధంగా ఎవరైనా పేకాట ఆడినట్లయితే 100 డయల్ కాల్ చేసి తెలపగలరు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

**మొదటి పేజీ తరువాయి...**

కార్యదర్శి కందురి చంద్రశేఖర్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి సోమవారం పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

# ఆన్లైన్ షాపింగ్‌లో మోసపోయిన మహిళ కేసు నమోదు

**ఎల్లారెడ్డి ఏప్రిల్- 1(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన షేర్ల భావన గత నెల 26 నాడు ఇన్‌స్టాగ్రామ్ లో ఒక డ్రెస్ చూసి దాన్ని ఆన్లైన్లో ఆర్డర్ చేసినది గత నెల 30న డ్రెస్ విషయమై ఒక గుర్తు తెలియని వ్యక్తి భావనకు ఫోన్ చేసి మీ డ్రెస్ ను మేము పంపిస్తున్నాము కానీ అటు డ్రెస్ పై ట్యాక్స్ ఉంది అంటూ ను డబ్బులు చెల్లిస్తే తిరిగి మీ డబ్బులు మీకు వస్తాయి అని చెప్పడంతో ఆమె నమ్మి మొదటగా 3000 పంపగా తర్వాత అట్టి గుర్తు తెలియని వ్యక్తి మాయమాటలు చెప్తూ 40,118 రూపాయలు కాజేసాడు. అయినా కూడా అట్టి వ్యక్తి మరిన్ని డబ్బులు పంపు అంటూ వేధించడంతో మోసపోయాను అని గ్రహించి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. పిర్యాదురాలు వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయడంతో 16000 రూపాయలు హెూల్డ్ లో పడినాయి. మండల ప్రజానీకానికి పోలీసుల విజ్ఞప్తి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మి ఓటీపీలు చెప్పి మోసపోవద్దు సూచించారు.





# విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు అమానుషం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1.** హైదరాబాద్ బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థి సంఘాల నాయకులను రాత్రి మూడు గంటల సమయంలో ఇండ్లకు వెళ్లి అరెస్టు చేయడం అమానుషమని సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో కేంద్ర విశ్వవిద్యాలయం చెందిన 400 ఎకరాలు భూములను అమ్మకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరవించుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసినందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం అరుణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివ ప్రసాద్ లను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయం భూములు అమ్మవద్దని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను, వాపక్ష నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వ యొక్క మరోసారి గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వము కాలేజీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ విశ్వవిద్యాలయ భూములను అమ్మకానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రాణాలైనా అర్పిస్తామని విశ్వవిద్యాలయ భూములను కాపాడుకుంటామని రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా ప్రజా సంఘాలు ముందుండి విద్యాసంఘాలకు అండగా ఉంటామని రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఉద్యమానికి కామారెడ్డి గడ్డ ముందుంటుందని ప్రముఖ న్యాయవాది, సిపిఐ సీనియర్ నాయకులు వి ఎల్ నరసింహారెడ్డి, కార్యదర్శి పి బాలరాజు, ఏ ఐ కె ఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు దేవయ్య, కార్యదర్శి ఈశ్వర్, మల్లేష్, మహిళ సంఘ నాయకురాలు నాగమణి, అనిత, ఉషవ్వ, రేణుక, శ్యామల, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుబాస్ రాములు, ఎం మల్లేష్ ల అరెస్టులను ప్రజాసంఘాల, ఏఐటీయూసీ కార్మిక సంఘాల, విద్యార్థుల నాయకులను అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు.

# నల్లపోచమ్మ ఆలయంలో బిఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా మూడవ రోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రజలందరినీ నీ చల్లని దీవెనలు అందించి కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య,నాయకులు హన్మంత్ రెడ్డి, బాబూరావు,వంశీ గౌడ్,మంగలి యాదగిరి, పరిశోధన్ రెడ్డి పాల్గొన్నారు.





## పీఠాధిపతుల ఆధ్వర్యంలో హనుమాన్ స్వాముల దీక్ష!

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 01.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ విద్యాజ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ పీఠాదిపతులు వారి ఆధ్వర్యంలో అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్షా సేవా సమితి వారు ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల 16వ సామూహిక మహా మండల పూజ మరియు విశ్వశాంతి కొరకు సుదర్శన సహిత అష్టోత్తర (108) శత కుండాత్మక 158వ హనుమాన్ మహాయజ్ఞం కార్యక్రమానికి సతీమణి శ్రీమతి పోచారం పుష్ప తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న శ్రీ పోచారం శంభురెడ్డి – ప్రేమల, శ్రీ పరిగే వెంకట్ రామ్ రెడ్డి – అరుణ, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి – సోనీ దంపతులు ఈ హనుమాన్ మండల పూజలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



## బీజేవైఎం మండల అధ్యక్షుడు ముందస్తు అరెస్ట్

**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల బీజేవైఎం అధ్యక్షుడు రాజాగౌడ్ ను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నేపథ్యంలో రాజగౌడ్ ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా హెచ్ సియు యూనివర్సిటీలో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి, బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడానికి ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు. అనంతరం వ్యక్తిగత పూచిగత్తు పై విడుదల చేశారు.



## రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**ఎల్లారెడ్డి,ఏప్రిల్ 1,(ప్రజా జ్యోతి)** ప్రతి 3 నెలలకు ఒక మారు రక్త దానం చేస్తూ...అందరికీ ఆదర్శంగా నిలుస్తునాడు. ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోస్కే నాగరాజు... కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన బిక్కనూర్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళ వారం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఇండియన్,రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో బంద రామేశ్వర పల్లి గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విచ్చేసి, 5వ సారి రక్తదానం చేశారు. రక్తదాత నాగరాజుకు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమిల్, ఉపాధ్యక్షులు వెంకట రమణలు ప్రశంస పురస్కారాన్ని అందజేసి అభినందిం చారు. రక్త దానంతో అత్యవసర సమయంలో ఒక నిండు ప్రాణాన్ని రక్షించవచ్చునే ఉద్దేశ్యంతో ప్రతి 3 నెలలకు ఒక సారి రక్తదానం చేయడం జరుగుతోందని నాగరాజు తెలిపారు.

## పాపన్న వర్ధంతిని అన్ని గ్రామాలలో నిర్వహించాలి

### రంగోళ్లమురళి గౌడ్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1.** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతిని కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలలో జరపాలని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ కు సమకాలికుడైన పాపన్న మహారాజ్ గోల్కొండ కోట తోపాటు తెలంగాణలోని 32 కోటలను జయించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించారని తెలిపారు. ఏప్రిల్ రెండవ తేదీన అన్ని గ్రామాలలో బహుజనులందరూ కలిసి వర్ధంతి జరపాలని పిలుపునిచ్చారు.



## ముగిసిన క్రేడా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1.** కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు నామినేషన్ పత్రాల దాఖలు ప్రక్రియ సోమవారంతో ముగిసింది. అధ్యక్ష స్థానానికి లక్ష్మీ నరసింహ గౌడ్, పిట్ల రాములు, కార్యదర్శి కి రామ్ చందర్ నాయక్, కోటేశ్వర్, రాజకుమార్, కోశాధికారికి రాజలింగం, బాల నర్సు, చంద్రం, నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి

**జె.జె.సి.పి. బాబూరావు,**
**రీసెర్చ్ స్కాలర్**



**రామారెడ్డి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)** నేడు దేశంలోని అనేక ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సగానికి పైగా ప్రొఫెసర్ ఉద్యోగాలు భర్తీకి నోచుకోకపోవడం మూలంగా ఆయా ఉన్నత విద్యా సంస్థలలో విద్యా బోధనకు తీవ్ర ప్రతిబంధక పరిస్థితులు తలెత్తుతున్నాయి. విద్య, మహిళలు, పిల్లలు, యువత మరియు క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన 'ఉన్నత విద్యా శాఖ 2025 - 26 డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. భారత ఉన్నత విద్యా సంస్థల్లో ముఖ్యంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ మరియు సెంట్రల్ యూనివర్సిటీల ప్రొఫెసర్ పోస్టులలో ఏకంగా 56.18 శాతం పోస్టులు ఖాళీగా ఉండడాన్ని ఈ నివేదిక వెలుగులోకి తీసుకువచ్చింది. నేడు ప్రఖ్యాత ఐఐటిలు మరియు సెంట్రల్ యూనివర్సిటీలు సగానికి పైగా ఖాళీలతో ఈ దుస్థితికి నెట్టివేయబడడం కడు విచారకరం.

### 2025 జనవరి 31 నాటికి..!

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టి), నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐ.ఐ.ఎమ్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐ.ఐ.ఎస్.ఇ.ఆర్), సెంట్రల్ యూనివర్సిటీలు మరియు ఇతర ఉన్నత విద్యా సంస్థలలో మంజూరు చేయబడిన మొత్తం బోధనా అధ్యాపక పోస్టులలో 28.56 శాతం (18,940) ఖాళీగా ఉన్నాయి అని ఈ నివేదిక స్పష్టంగా వెల్లడించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులలో 17.97 శాతం ( 11,298 ) ఖాళీగా ఉన్నాయని, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులలో 38.28 శాతం ( 5,102 ) ఖాళీగా ఉన్నాయని మరియు ప్రొఫెసర్ పోస్టులలో 56.18 శాతం ( 2,540 ) ఖాళీగా ఉన్నాయి అని ఈ నివేదిక స్పష్టం చేయడాన్ని గమనించవచ్చు.

### కేంద్ర విశ్వవిద్యాలయాలలో..!

గణనీయమైన సంఖ్యలో భర్తీ కాని రిజర్వ్ ఫ్యాకల్టీ పోస్టులను కూడా ఈ నివేదిక పరిగణనలోకి తీసుకుంది. ఇతర వెనుకబడిన తరగతుల (ఓ.బి. సి) కోసం మంజూరు చేయబడిన 3,652 స్థానాల్లో 1,521 ఖాళీలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి) కోసం 2,315 స్థానాల్లో 788 స్థానాలు ఖాళీలు మరియు షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి) కోసం 1,154 స్థానాల్లో 472 స్థానాలు ఖాళీలు ఉన్నాయి అని ఈ నివేదిక పేర్కొంది. అదేవిధంగా కేంద్ర విశ్వవిద్యాలయాలలో రిజర్వ్ బోధనేతర సిబ్బంది ఖాళీలను సైతం ఈ నివేదిక ఎత్తిపట్టింది. ఇతర వెనుకబడిన తరగతుల (ఓ.బి.సి) మంజూరు చేయబడిన 4,495 స్థానాల్లో 1,983 ఖాళీలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి) 2,013 స్థానాల్లో 1,011 స్థానాలు ఖాళీలు, షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి) 3,409 స్థానాల్లో 1,491 ఖాళీలు ఉన్నాయి అని ఈ నివేదిక వెల్లడించింది.


ఉన్నత విద్యా సంస్థలలో ఖాళీలు ఉండటం అనేది అధ్యాపక - విద్యార్థి నిష్పత్తిని ప్రభావితం చేయడమే కాకుండా తద్వారా బోధనా నాణ్యతను పలుచన చేస్తుంది' అని ఈ నివేదిక వెల్లడించడం గమనార్హం. కాంట్రాక్టు ఉద్యోగాలను దశలవారీగా తొలగించడమే కాకుండా నిర్దేశిత అర్హత కలిగిన అభ్యర్థులను శాశ్వత ఉద్యోగాలలో నియమించటానికి ప్రాధాన్యతను ఇవ్వాలి అని నివేదిక వెల్లడించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.


### విద్యాసంస్థల్లో ఈ ప్రొఫెసర్ పోస్టుల సమస్యను..!

పరిష్కరించటానికి నివేదికలో పలు సూచనలు పొందుపరచబడ్డాయి. ప్రొఫెసర్ పోస్టుల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలి అని, అయితే అన్ని నియామక ప్రక్రియలు పారదర్శకంగాను, మెరిట్ ఆధారితంగాను, సమాన అవకాశాలు కల్పించే విధంగాను మరియు వివక్షత లేని సూత్రాలకు కట్టుబడి ఉండే విధంగాను ఉండాలి అని నివేదిక నొక్కిపట్టి ప్రత్యేకంగా పేర్కొనడం ఆహ్వానించదగ్గ విషయం. ప్రభుత్వ ఉద్యోగాలలో అణగారిన వర్గాలకు ఏమాత్రం రాజ్యాంగ నిబంధనలను అణగదొక్కకూడదు అని నివేదిక నొక్కి చెప్పింది. మొత్తంగా నియామక ప్రక్రియల్లో బాహ్య జోక్యాన్ని నివారించడానికి ఆన్‌లైన్ దరఖాస్తులు, స్క్రీనింగ్ మరియు కమ్యూనికేషన్‌ను సులభతరం చేయడానికి సాంకేతికతలను ఉపయోగించాల్సిన ప్రాముఖ్యతను కూడా ఉటంకించడం గమనార్హం. ఏది ఏమైననూ విద్యాసంస్థల ప్రభావవంతమైన పనితీరుకు పూర్తిస్థాయి ఉద్యోగస్వామ్యం కీలకమైన పాత్రని పోషిస్తుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అందువలన స్టాండింగ్ కమిటి నివేదించినట్లు ప్రామాణిక పద్ధతులను అన్వయిస్తూ త్వరితగతిన ఆయా ఉన్నత విద్యా సంస్థలలో పూర్తి స్థాయి-ంలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

## సెలవు దినాల్లో పనిచేస్తూ తప్పిదాలను చక్కబెడుతున్న

# కామారెడ్డి ఉపాధి కల్పన అధికారి?








**సెలవు దినాల్లో పనిచేయడం ఎవరి లబ్ధి కోసం ?**
**అర్హతలున్న ఏజెన్సీలను అధికారులు గుర్తిస్తారా ?**
**మ్యాన్ పవర్ ఏజెన్సీల నియామకం సాఫీగా సాగేనా ?**
**సెలవు రోజు టెండర్ వేసిన ఏజెన్సీల నిర్వాహకులను జిల్లా కార్యాలయానికి పిలవడం వెనుక మతలబేమీటీ ?**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1** కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో వివిధ రకాల ఉద్యోగుల నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం వివిధ మ్యాన్ పవర్ ఏజెన్సీల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో వివిధ మ్యాన్ పవర్ ఏజెన్సీల నిర్వాహకులు టెండర్ వేసుకునేందుకు మార్చి 25 వరకే గడువు ముగిసింది. అప్పటి వరకే చాలా జిల్లాల నుండి మ్యాన్ పవర్ ఏజెన్సీలు తమ దరఖాస్తులను జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో అందజేశారు. ఈ టెండర్ తుదిగడువు మార్చి 25 న వివిధ మ్యాన్ పవర్ ఏజెన్సీలు నుండి టెండర్ వేసేందుకు వచ్చిన అభ్యర్థుల టెండర్లను చెక్ లిస్ట్ ప్రకారం తీసుకోవాల్సి ఉంది. ఈ చెక్ లిస్టులో ఉపాధి కల్పన అధికారీతో పాటు ఈ చెక్ లిస్ట్ చూసేందుకు వేసిన వివిధ జిల్లా అధికారుల కమిటీ తనిఖీ చేయవలసింది. ఈ చెక్ లిస్టులో పిఎఫ్, జిఎస్టి, ఈఎస్ఐ, లేబర్ లైసెన్స్, ఈ ఎండి అమౌంట్ తదితర అంశాలతో కూడిన వివరాలను ఆ రోజే మ్యాన్ పవర్ ఏజెన్సీలు తమకు సంబంధించిన లిస్టులను పూర్తిగా అందించవలసి ఉంటుంది.

### సెలవు దినాల్లో ఉపాధి కల్పన అధికారి పనిచేయడం ఎవరి లబ్దికోసం?

హనుమకొండ జిల్లాలో ఫుల్ టైం అధికారిగా పనిచేస్తున్న కామారెడ్డి జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య కామారెడ్డికి అప్పుడప్పుడు చుట్టం చూపుగా వస్తువు వెళ్లేవారు. ఈ మ్యాన్ పవర్ ఏజెన్సీల టెండర్లు ఎప్పుడైతే మొదలయ్యాయో అప్పటినుండి కామారెడ్డి కి ప్రభుత్వ కార్యాలయాలు పని దినాలలో, సెలవు రోజు అయిన అతనికి కావలసిన పనులను చక్కబెట్టకోవడానికి వస్తున్నట్లు సమాచారం. మంగళవారం రోజు సెలవు రోజు కావడం ఆ సెలవు రోజు అయిన ఈ మల్లయ్య కామారెడ్డి ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహించడంతో అనుమానాలకు నిజమైన సాంకేతాలు వస్తున్నాయి. సెలవు రోజు అధికారులు ఉండరనే విషయాలు తెలిసిన ఈ మ్యాన్ పవర్ ఏజెన్సీల నిర్వాహకులు తమ స్టాంపులు, వివిధ రకాల పేపర్లతో జిల్లా కార్యాలయానికి రావడంతో అనుమానాలకు బలం చేకూరినట్లు అయింది. టెండర్ గడువు ముగిసిన అనంతరం ఏజెన్సీల కోసం టెండర్లు వేసిన నిర్వాహకులతో ఎలాంటి సత్సంబంధాలు, ఇలాంటి సమాచారాలను సంబంధిత అధికారులు కలిగి ఉండకూడదు.

### టెండర్ల ప్రక్రియ సజావుగా సాగేనా ?

గతంలో మ్యాన్ పవర్ టెండర్ల కోసం ప్రభుత్వం ప్రకటన ఇస్తే ఈ కామారెడ్డి జిల్లా చుట్టుపక్కల జిల్లాల నుండి మాత్రమే ఈ మ్యాన్ పవర్ టెండర్లలో పాల్గొనేందుకు ఏజెన్సీల నిర్వాహకులు పోటీపడేవారు. కామారెడ్డి ఉపాధి కల్పనా అధికారి గా మల్లయ్య హనుమకొండ నుండి కామారెడ్డి కి రావడంతో హనుమకొండ చుట్టుపక్కల జిల్లాల నుండి సైతం ఏజెన్సీలను దక్కించుకునేందుకు అక్కడే నుండి టెండర్లు దాఖలవ్వడం పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు టెండర్ వేసిన నిర్వాహకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### గతంలో కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించని ఏజెన్సీలకు ఈసారి చోటు దక్కేనా ?

కొన్ని ఏజెన్సీలు ఒక టెండర్ దక్కించుకున్న తర్వాత కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా, గడువు పూర్తయి తిరిగి టెండర్లు వేసే సమయంలో తమ పేరుతోపాటు ఇతర బినామీ పేర్లతో టెండర్లు వేస్తూ అధికారులను మంచిగా చేసుకొని ఏజెన్సీలను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అధికారులు ఇప్పటికైనా కార్మికులకు న్యాయం చేసే ఏజెన్సీలకు టెండర్లు ఇవ్వాలని పలువురు నిరుద్యోగులు కోరుకుంటున్నారు. అధికారులు ఏజెన్సీలకు అమ్ముడుపోయి కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించని ఏజెన్సీలకు ఇవ్వవద్దని గతంలో పిఎఫ్, ఈఎస్ఐ లో నష్టపోయిన నిరుద్యోగులు అధికారులను కోరుతున్నారు.